Editor : Gaddam Nagaraju Goud

జాతీయ దినపత్రిక

# తరంగాలు

ప్రతి అక్షరం.... సామాన్యుడి హస్తం......

తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

హైదరాబాద్ సంపుటి :2, సంచిక41 శనివారం 24 మే 2025 పేజీలు :8 వెల రూ :5

# అందరికీ నాణ్యమైన విద్య



## అదే మా ప్రభుత్వ లక్ష్యం



ప్రైవేట్ విద్యా సంస్థలకు ధీటుగా సర్కార్ బడులను తీర్చి దిద్దేందుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నాము

బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైంది

'ఎడ్యుకేషన్ ఎక్స్ పో - 2025" ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, మే 23,తరంగాలు** అందరికీ నాణ్యమైన విద్యను అందించడమే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగానే ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం హెచ్ఐసీసీలో టీవీ 9, క్యాబ్ కన్సల్టెంట్స్ సంయుక్తాధ్వర్యంలో ఏర్పాటు చేసిన "ఎడ్యుకేషన్ ఎక్స్ పో - 2025"ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. విద్య, వైద్యంపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందని, దాన్ని తిరిగి గాడిలో పెట్టి అందరికి నాణ్యమైన విద్యను అందించేందుకు శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అభివృద్ధికి అప్పుడూ... ఇప్పుడూ కాంగ్రెస్ పార్టీ మాత్రమే కృషి చేసిందన్నారు.

మన విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు 1991 - 1992 లోనే అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఓ వైపు సర్కార్

2

## జీపీవో పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి,23 మే, తరంగాలు:** గ్రామపాలన అధికారులు(జీపీవో) పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జీపీవో పరీక్షలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జరిగే పరీక్షకు 198 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు.వరంగల్ లోని ఇస్లామీయ జూనియర్ కళాశాలలో పరీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్లపై హెచ్‌వోడీ అటెస్టు చేయించాలన్నారు. అలాగే ఐడీ ప్రూఫ్ తీసుకొని పరీక్షకు హాజరు కావాలని, పరీక్ష కేంద్రంలో పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. డిఆర్ ఓ పరీక్షను పర్యవేక్షిస్తారన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. డీఎంహెచ్‌వో ఆరోగ్య శిబిరం,

నిరంతరాయ విద్యుత్, మునిసిపల్ శాఖలకు పారిశుద్ధ్యం పనుల కేటాయింపులు చేశారు.ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే, డిఎం హెచ్ ఓ , సాంబశివరావు, ఎన్పిడిసిల్ ఎస్ఈ, బల్దియా హెల్త్ ఆఫీసర్ రాజేష్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ అర్షియా తబస్సుమ్, ఏవో విశ్వ ప్రసాద్ , తహసీల్దార్ ఇక్బాల్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

## తెలంగాణను ప్రశంసలతో ముంచిన మిస్ వరల్డ్ కాంటెస్టెంట్లు

మహిళల భద్రత, సాధికారతకు ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ

"తెలంగాణ అభివృద్ధి, ఆత్మీయత, ఆత్మగౌరవానికి ప్రతీక"అంతర్జాతీయ అందాల కిరీటధారులు



**హైదరాబాద్, మే 23,తరంగాలు:** 72వ మిస్ వరల్డ్ ఫెస్టివల్‌లో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన "హెడ్-టు-హెడ్ చాలెంజ్" ఫినాలే సందర్భంగా, వివిధ ఖండాల నుంచి వచ్చిన అందాల కిరీటధారులు తెలంగాణ రాష్ట్రాన్ని ు ముఖ్యంగా హైదరాబాద్‌ను ు అభినందనలతో ముంచెత్తారు. ఈ పోటీ సందర్భంగా జడ్జీలు అడిగిన ప్రశ్నలకు తెలంగాణ సంస్కృతి, అభివృద్ధి, మహిళల సాధికారత,భద్రతకు సంబంధించి ఏశీత్వర్ఖుతం చేసిన వ్యాఖ్యలు ప్రపంచ దృష్టిని ఆకర్షించాయి.

❷

## యుద్ధప్రాతిపదికన పాలేరు సాగర్ యూటీ పనులు

ఎట్టి పరిస్థితుల్లోనూ జూలై 10లోగా నీటిని విడుదల చేయాల్సిందే

ుపనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి పొంగులేటి





**హైదరాబాద్, మే 23,తరంగాలు:** ఖమ్మం జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే పాలేరులోని నాగార్జున సాగర్ ఎడమ ప్రధాన కాలువ అండర్ టన్నెల్ ( యూటీ) నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ వచ్చే జూలై 10వ తేదీనాటికి పూర్తిచేసి వానాకాలం సీజన్‌కు రైతాంగానికి నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. శుక్రవారం ఆయన కూసుమంచి మండలం జుజ్జులరావుపేటలో

2

## రక్తదానం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పది

ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలి

ప్రతి జిల్లాలో రెడ్ క్రాస్ ఏర్పాటు చెయాలి

వైద్యురాలిగా నాకు రక్తం విలువ తెలుసు

అత్యవసర సమయాల్లో సరైన రక్తం అందకపోతే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది

పరకాలలో నూతనంగా నిర్మించనున్న రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ స్టోరేజీ సెంటర్ శంకుస్థాపన, భూమి పూజ కార్యమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**హన్మకొండ ప్రతినిధి, మే 23,తరంగాలు** :అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పదని, రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేయటమే అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.పరకాల మండల కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లడ్ స్టోరేజీ సెంటర్ శంకుస్థాపన, భూమి పూజ కార్యమానికి స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



## తెలంగాణ అభివృద్ధి కోసం మోడీ ని ఎన్నిసార్లయినా కలుస్తా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**హైదరాబాద్, మే 23,తరంగాలు :** సామాజిక న్యాయం, సమాన అవకాశాలతో తెలంగాణను ప్రపంచంలోనే ఒక గొప్ప ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దే వరకు విశ్రమించేది లేదని, తెలంగాణ అభివృద్ధి కోసం ప్రధానమంత్రి మోడీని ఎన్నిసార్లయినా కలుస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.హైదరాబాద్‌ను ఒక అద్భుతమైన నగరంగా అభివృద్ధి చేసి ప్రజలకు అంకితం చేసే వరకు నిద్రపోనని, అందుకు అండగా నిలబడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. జహీరాబాద్ నిమ్జ్ కోసం భూ సేకరణలో భాగంగా భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి ఆదేశాలిచ్చారు. గత పదేళ్ల

2

## తెలంగాణను ప్రశంసలతో ముంచిన
# మిస్ వరల్డ్ కాంటెస్టెంట్లు

**మొదటిపేజీ తరువాయి**

### మహిళల భద్రతపై అభినందనలు:

తెలంగాణ రాష్ట్రం మహిళల భద్రతను హక్కుగా గుర్తించి, తగిన చర్యలు తీసుకుంటుందన్న విషయాన్ని పలువురు స్పష్టం చేశారు. భద్రత అనేది ఒక హక్కు, దానిని అందించడంలో తెలంగాణ ముస్ముందు ఉందన్నారు. హైదరాబాద్ నగర వీధుల్లో మహిళలు రాత్రిపూట కూడా భయపడకుండా స్వేచ్ఛగా తిరగగలగడం ఆశ్చర్యాన్ని కలిగించిందని చెప్పారు. ఇది ఒక సురక్షిత నగరానికి ప్రతీక అని అభివర్ణించారు. పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించి, అక్కడ షీ టీమ్స్, హాక్ ఐ, 24%ఇ%7 పర్యవేక్షణ వంటి సాంకేతిక భద్రతా వ్యవస్థలను పరిశీలించి మహిళల రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వారికి విశేషంగా అక్కర్శించయని అన్నారు.

### తెలంగాణను ప్రపంచానికి ఎలా పరిచయం చేస్తారు?

తెలంగాణ సాంకేతికత, వైద్య రంగాల్లో అభివృద్ధి చెందడమే కాకుండా, మహిళల హక్కులు, విద్య, సాధికారతకు కూడా అత్యున్నత ప్రాధాన్యతనిచ్చే రాష్ట్రంగా పలువురు వివరించారు. ఇది ప్రపంచానికి శక్తివంతమైన సందేశాన్ని అందిస్తున్నదని అభిప్రాయపడ్డారు.తెలంగాణ ప్రజల ఆత్మీయత, ఆదరణ, ఆతిథ్య భావం ప్రత్యేకంగా నిలిచిందని అన్నారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు స్ఫూర్తిదాయకంగా అనిపించాయని, 'బ్యూటీ విత్ పర్పస్' భావన ఇక్కడ జీవనశైలిల్లో కనిపించిందని చెప్పారు.తెలంగాణ అనుబంధాల తాటిపై నిలిచిన భూమి, స్నేహబంధాలకు నిలయం, సంస్కృతికి ప్రతీకగా భావిస్తున్నామని చెప్పారు.72వ మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ల కళ్లలో తెలంగాణ ఒక అభివృద్ధి చెందిన, మహిళలకు భద్రత కలిగిన, ఆత్మీయత నిండిన ప్రగతిశీల రాష్ట్రంగా నిలిచింది. వారు వ్యక్తం చేసిన అభిప్రాయాలు తెలంగాణ కీర్తి, అతిద్య, పురోగతిని అంతర్జాతీయంగా తెలియజేస్తున్నడంలో సందేహం లేదు.

# రక్తదానం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

**మొదటిపేజీ తరువాయి** ముఖ్యఅతిథి గా హాజరై భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.... రక్తదానంతో ప్రాణాపాయంలో ఉన్న వారిని బతికించవచ్చన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఒక వైద్యురాలిగా రక్తం విలువ తనకు తెలుసని అన్నారు. అత్యవసర సమయాల్లో బ్లడ్ అందుబాటులో లేక ఎంతో మంది ఇబ్బందులు పడుతూ ఉంటారని, ప్రమాదాలు జరిగినప్పుడు, ప్రెగ్నెంట్ లేడీస్, పోస్ట్ డెలివరీ సమయాల్లో సైతం బ్లడ్ అవసరం ఉంటుందని తెలియజేశారు. ప్రతి జిల్లాలో రెడ్ క్రాస్





అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం వరంగల్, హనుమకొండ జిల్లాలో రెడ్ క్రాస్ ఉందని, భూపాలపల్లి జనగామ జిల్లాల్లో రెడ్ క్రాస్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా తలసేమియా వ్యాధిగ్రస్తులకు బ్లడ్ చాలా అవసరమని బ్లడ్ కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా జిల్లాలోని రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ అందుబాటులో ఉంటే ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ నిర్వహణతో పాటు డ్రగ్ డిడిక్షన్ సెంటర్, ఆడపిల్లలకు రక్తహీనత పరీక్షలు, క్యాన్సర్ స్క్రీనింగ్ ఏర్పాటు చేస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని ఎంపీ వివరించారు. వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీ లో తలసేమియా ఐ సి ఎం ఆర్ పరిశోధన కేంద్ర ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. హనుమకొండ జిల్లా వికలాంగుల పునరావాస కేంద్రా ఏర్పాటుకు సంబంధించి నిధులు మంజూరుకు కృషి చేస్తానన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ సేవలను మరింత విస్తృతం చేయాలని ఎంపీ సూచించారు. రెడ్ క్రాస్ సొసైటీ సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ విజయ్ చందర్ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పరకాల హాస్పిటల్ సూపరిండెంట్ గౌతమ్ చౌహాన్, మరియు ఆర్డిఓ,ఎమ్మార్వో, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ రెడ్ క్రాస్ పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధప్రాతిపదికన పాలేరు సాగర్ యూటీ పనులు

**మొదటిపేజీ తరువాయి** జరుగుతున్న పాలేరు సాగర్ కాలువ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు సెప్టెంబర్‌లో పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం జుజ్జులరావు పేట సమీపంలో పాలేరు రిజర్వాయర్ దగ్గర ప్రధాన కాలువపై అండర్ టన్నెల్ ( యూటీ) కొట్టుకపోయిందన్నారు. రైతులకు ఇబ్బంది కలగకూడదన్న ఆలోచనతో అప్పట్లో తాత్కాలిక ఏర్పాట్లు చేసి సాగునీటిని అందించడం జరిగింది. శాశ్వత ప్రాతిపదికన రూ 14.20 కోట్లతో ఈ యూటీ కాలువ మరమ్మతులను ప్రారంభించడం జరిగిందని ఖమ్మం జిల్లాలో వ్యవసాయ రంగానికి జీవనాధారమైన ఈ కాలువ మరమ్మతులను పూర్తిచేసి సాగునీరు అందిస్తాం. దీనివలన ఖమ్మం జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుండగా ఒక్క పాలేరు నియోజకవర్గంలో 1.33 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని అత్యంత ప్రాధాన్యతా క్రమంలో అవసరమైతే రోజుకు రెండు షిఫ్ట్‌ల క్రమంలో పనిచేసి గడువులోగా నిర్మాణపనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# మోడీని ఎన్నిసార్లయినా కలుస్తా

**మొదటిపేజీ తరువాయి** కాలంలో జహీరాబాద్ నిమ్జ్ పూర్తిగా కుంటుపడిందని చెబుతూ, ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిమ్జ్ భూ నిర్వాసితులకు నష్టపరిహారం పెంచి భూ సేకరణను వేగవంతం చేశామన్నారు. హ్యుందయ్ సంస్థ త్వరలోనే ఇక్కడ కార్యకలాపాలను ప్రారంభించనుందన్న శుభవార్తను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలిపారు. రైతులంతా కలిసి సహకార వ్యవస్థను ఏర్పాటు చేసుకుని నడిపిస్తామంటే చెక్కర కర్మాగారం ఏర్పాటుకు నిమ్జ్‌లో వంద ఎకరాలు కేటాయించి అందుకు అవసరమైన నిధులను మంజూరు చేస్తామన్నారు. జహీరాబాద్, నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని, ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు. ఆ తర్వాత అభివృద్ధి విషయంలో అందరినీ కలుపుకుని పనిచేస్తామని, అభివృద్ధి, రాష్ట్రానికి రావలసిన నిధుల విషయంలో ఎన్నిసార్లయినా ప్రధానమంత్రి మోదీని కలుస్తానని పునరుద్ఘాటించారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ మెదక్ లోక్‌సభస్థానం నుంచి ప్రాతినిథ్యం వహిస్తూ చేసిన అనేకానేక అభివృద్ధి కార్యక్రమాలు, ఈ జిల్లాతో ఉన్న విడదీయలేని అనుబంధాన్ని వివరించారు. ఇందిరాగాంధీ స్ఫూర్తితో ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తోందని చెప్పారు. ప్రభుత్వం రైతు, మహిళా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని.. రుణ విముక్తులను చేయడానికి రైతులకు రుణమాఫీ, పెట్టుబడి సహాయం కింద రైతు భరోసాను 10 నుంచి 12 వేలకు పెంపు, మద్దతు ధరతో పాటు ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లింపు, భూమిలేని వ్యవసాయ నిరుపేదలకు 12 వేల చొప్పున సహాయం అందిస్తున్న విషయాలను ముఖ్యమంత్రి వివరించారు. మహిళల కోసం ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం, పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500 లకే వంట గ్యాస్ సిలిండర్ అందించడంతో పాటు రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ఇప్పటివరకు తీసుకున్న చర్యలను వివరంగా తెలియజేశారు. వన్ ట్రిలియన్ డాలర్ ఎకానమీ లక్ష్యాన్ని చేరుకోవడానికి నిర్ధేశించుకున్న కార్యక్రమాలను విశదీకరించారు.జహీరాబాద్ పస్తాపూర్‌లో ఏర్పాటు చేసిన సభలో పాల్గొనడానికి ముందు ముఖ్యమంత్రి స్వయం సహాయక సంఘాలకు కేటాయించిన పెట్రోల్ పంపును ప్రారంభించారు. అక్కడే మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి వారి ఉత్పత్తులను పరిశీలించారు. సభా వేదికగా సంగారెడ్డి జిల్లా మహిళా సమాఖ్యకు బ్యాంకు లింకేజీ కింద రూ. 126.54 కోట్లు, మెప్మా కింద 17.51 కోట్లకు సంబంధించి చెక్కును అందజేశారు. జిల్లాలో రూ లి. 494.67 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రులతో పాటు లోక్‌సభ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్, సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జాటోత్ హరీష్ నాయక్

**మహబూబాబాద్, కేసముద్రం, మే. 23, ( తరంగాలు):** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఉప్పరపల్లి కి చెందిన చింత శారద నాగేశ్వరరావు,కుమారుడుసాయి కిరణ్ వెడ్స్ మౌనికవివాహ వేడుకల్లో శుక్రవారం హరిహర గార్డెన్ లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కేసముద్రం మండల మాజీ బి ఆర్ఎస్ అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్, కేసముద్రం నాయకులు కమటం శ్రీనివాస్,సట్ల వెంకన్న,కదిర శ్రీనివాస్ మరియు తదితరులు ఈ వివాహంలో పాల్గొన్నారు.



## రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ఉద్యానవన సాగును
# విస్తృతంగా అభివృద్ధి చేయాలి





### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ ప్రతినిధి,మే 23,తరంగాలు:** రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ఉద్యానవన సాగును విస్తృతంగా అభివృద్ధి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం నిర్వహించిన ఉద్యానవన శాఖ జిల్లా స్థాయి కమిటీ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిఆర్ఓ విజయలక్ష్మి, జిల్లా హార్టికల్చర్ అధికారిణి సంగీత లక్ష్మి , జే డి అగ్రికల్చర్ అధికారిణి అనురాధ, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డి ఆర్ డి ఓ పి డి కౌసల్య దేవి గార్లు పాల్గొని జిల్లాలో సాగు చేసే పండ్లతోటలు మరియు కూరగాయల సాగు విస్తీర్ణం పై సంబంధిత అధికారులు,శాస్త్రవేత్తలు,రైతులతో కలిసి సమీక్షించడం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025-2026 వార్షిక ప్రణాళిక వివిధ పథకాల ద్వారా రాష్ట్ర స్థాయి నుంచి కేటాయించబడిన వార్షిక ప్రణాళికను ఆమోదించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా ఆయిల్ ఫామ్ సాగు పండ్లతోటలతో మల్చింగ్, బిందు సేద్యం, స్టేట్ వెదురు మిషన్ వంటి పథకాలకు ఉద్యానవన శాఖ అందిస్తుందని ఇట్టి రాయితీలను ఉత్సాహవంతులైన రైతులకు అందించి హార్టికల్చర్ సేద్యం పెంచేందుకు కృషి చేయాలని హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో వ్యవసాయాన్ని ఆధునీకరించి, రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ఉద్యానవన సాగును విస్తృతంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.జిల్లాలో ప్రస్తుత హార్టికల్చర్ పంటల విస్తీర్ణాన్ని 32 వేల ఎకరాలనుండి 50 వేల ఎకరాలకు పెంచేందుకు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు.ఉద్యానవన సాగు ప్రాధాన్యత అంశాలను వివరిస్తూ హార్టికల్చర్ పంటలు (పండ్లు, కూరగాయలు, పూలు, మందుల మొక్కలు) సాంప్రదాయ పంటల కంటే ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను ఎంపిక చేసుకోవాల్సిందిగా సూచించారు.తక్కువ నీటి వినియోగంతో అధిక ఉత్పత్తిని సాధించవచ్చునని,మార్కెట్ డిమాండ్ ఉన్న విలువైన పంటల సాగుతో రైతులకు స్థిర ఆదాయం లభిస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.పంట వైవిధ్యీకరణ పంటలు రైతులు కేవలం ధాన్యం, పత్తి వంటి పంటలకే పరిమితమవకుండా పండ్లు (మామిడి, సీతాఫలం, బొప్పాయ, అరటి, డ్రాగన్ ఫ్రూట్), తదితర పంటలే కాకుండా కూరగాయలు సాగు చేయాలని సూచించారు.మైక్రో ఇరిగేషన్ పద్ధతుల వినియోగం పై వివరిస్తూ నీటి వినియోగాన్ని తగ్గించేందుకు డ్రిప్ మరియు స్పింక్లర్లు,పద్ధతులను ప్రోత్సహించాలని అన్నారు.పరిశ్రమ అనుసంధానం విషయానికి వస్తె ఉత్పత్తి అయిన పంటలకు ధర లభించేలా ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజ్‌లు, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేలా మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.నాణ్యమైన మొక్కల నర్సరీలను ఏర్పాటుచేసి, రైతులకు సరైన సమయంలో మొక్కల పంపిణీ చేపట్టాలని సూచించారు.ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పండించే వివిధ పంటల వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నాబార్డ్ ఏజీఎం రవి కెవికె మామునూర్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న , ఉద్యానవన శాఖ అధికారులు సిహెచ్ రాకేష్ ,జ్యోతి, తరుణ్ ,అరుణ, తిరుపతిలతో పాటు రైతులు దేవేందర్ కుమార్ వెంకటేశ్వర్లు పాల్గోన్నారు.

## చెన్న లక్ష్మీ చిత్రపటానికి నివాళులర్పించిన
### కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం







**వర్ధన్నపేట ప్రతినిధి, 23మే, తరంగాలు:** వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన చెన్న లక్ష్మీ అనారోగ్యం తో ఇటీవల మృతి చెందింది.విషయం తెలుసుకున్న కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం, లక్ష్మీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలి కులస్తులకు ఎల్లప్పుడూ వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దూరి సంజీవ రావు, మార్త సారంగ పాణి, పెద్దూరి రాజ్ కుమార్(టౌన్ ప్రెసిడెంట్ ), చెన్న శ్రీధర్, పాశికంటి రామ్ చందర్(మండల ప్రెసిడెంట్), సీలువేరు కుమార స్వామి, కరిమిళ్ల సంపత్ రావు, దేవేందర్ రావు, కృష్ణారెడ్డి మరియు పద్మ శాలి కులస్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవితకు బాటలు వేయాలి





**విద్య బోధన పటిష్టం చేయడానికి శిక్షణ.**
**విద్యార్థి భవిష్యత్‌కు ప్రాథమిక విద్య కీలకం**
**జిల్లా అకాడమిక్ మారటరీ అధికారి సృజన్ తేజ**

**వర్ధన్నపేట ప్రతినిధి, మే 23,తరంగాలు:** విద్యార్థుల భవితకు బాటలు వేయాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సృజన్ తేజ ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం వర్ధన్నపేట మండలంలో ఇల్లంద ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాన్ని ఏ ఎం ఓ సృజన్ తేజ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యా యుల విద్యాబోధన పటిష్టం చేయడం కోసమే శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు, ప్రతీ ఉపాధ్యాయుడు ఉత్తమ బోధకుడిగా ఎదిగితేనే విద్యార్థులు విజేతలుగా మార్చగలరన్నారు. బోధన నైపుణ్యాలు మెరుగుపడితే పఠన లెక్కింపు, విశ్లేషణాత్మక ఆలోచన, సామర్థ్యాలు, విద్యార్థుల్లో లక్ష్య నిర్ధారణ అలవాటు చేయాలని, బోధనలో మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన పద్ధతులను అవలంభించాలన్నారు. విద్యార్థి భవిష్యత్‌కు ప్రాథ మిక విద్య కీలకమని, విద్యార్థికి చదవడం, రాయడం, చతుర్విధ ప్రక్రియలు చేయడం, పరిసరాలపై అవగాహన క ల్పించాలని అన్నారు. ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటించి ఈ శిక్షణలో రిసోర్స్ పర్సన్‌లు చెప్పిన విషయాలను, మెళకువలను శ్రద్ధగా విని మీ మీ పాఠశాలల్లో విద్యార్థులకు చక్కగా బోధించి వారి విద్యాభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు. ఈ శిక్షణలో ప్రతీ ఉపాధ్యా యుడు చర్చలో పాల్గొని తమకున్న సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తు న్న వసతులను విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించి పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు నాయకత్వ లక్ష ణాలను పెంపొందించుకుని ప్రభుత్వ పాఠశాల ల బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. మెరుగైన బోధనను ఆయా సబ్జెక్టులలో అందించడానికి ఈ ఓరియంటేషన్ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గణితం, జీవ, సాంఘిక శాస్త్రాలతో పాటు ఆంగ్ల భాషను బోధించే ఉపాధ్యాయులకు ఈ శిక్షణను నిర్వహి స్తున్నట్లు చెప్పారు. పాఠ్య ప్రణాళిక, విద్యా ప్రమాణాలు, బోధనా సోపానా లు, అభ్యసన ఫలితాలు, కరికులం విధానాలపై అవగాహన కలిగించడంతో పాటు పరీక్షా విధానాలైన నిరంతర సమగ్ర మూల్యాంకనం, సంగ్రహనాత్మక మూల్యాంకనాలపై అందులోని సోపానాలు వృత్యంతర శిక్షణపై స్పష్టమైన అవగాహనను కలిగించే లక్ష్యంతో శిక్షణను చేపట్టినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ఆలోచనా నైపుణ్యం, సమస్యల సాధన, కృత్యాల భావనను మరింత లోతుగా, విస్తృతంగా నేర్పించేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందని అన్నారు. ఇది మొదటి సమ్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన మొదటి విడత శిక్షణ అని , మరోసారి రెండో విడత శిక్షణ కార్యక్రమం కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మామునూరు శ్రీధర్, మండల ఆర్పీలు సదానందం, పరిపూర్ణాచారి, చరణ్, శివకుమార్, రమాదేవి, ప్రసూన, మహేష్ నాయక్, నరసింహ రాములు, అన్ని ప్రాథమిక పాఠశాల ఎస్జీటీలు హాజరయ్యారు. ఎమ్మార్పీలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇంద్రమ్మ ఇండ్లు మంజూరు



**కల్వకుర్తి ,మే 23, తరంగాలు ప్రతినిధి :**కల్వకుర్తి శాసనసభ్యులు కసి రెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఇంకా ఇల్లు లేని నిరుపేదలు వున్నారు వారికి కూడా త్వరలోనే ఇంద్రమ్మ ఇండ్లుమంజూరుచేయిస్తాం.మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామం లో ప్రజా ప్రభుత్వంలో మంజూరైన ఇంద్రమ్మ ఇండ్లకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మల్లి కేడి అంబాజీ,ఉప సర్పంచ్ అజీజ్, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు బి. నర్సింలు, హీనా బేగం ఆరిఫ్, పులిజాలవిష్ణు,గ్రామపంచాయతీ సెక్రెటరీ శరత్ తో కలిసి ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులు అందిస్తూ,ముగ్గు పోసి ఇంటి నిర్మాణ పనుల కు భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఏ వెంకటరెడ్డి, ఎల్ మల్లేష్, టీ రాఘవేందర్ గౌడ్, చింతకాయల లక్ష్మణ్, ఏ.రవీందర్ గౌడ్ , ఏం జంగయ్య, ఎం.డి.గఫర్, పి.శేఖర్, వి.జంగయ్య,బి. ఆంజనేయులు, పి.శివుడు, గ్రామపంచాయతీ కరోబార్ పి. చంద్రకళ ,యన్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అందరికీ నాణ్యమైన విద్య

**మొదటిపేజీ తరువాయి** బడులను బలోపేతం చేస్తూనే... మరోవైపు ప్రైవేట్ విద్యా సంస్థల ఏర్పాటును ప్రోత్సహించిందన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలకు ధీటుగా సర్కార్ బడులను తీర్చి దిద్దేందుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నామన్నారు. తెలంగాణ యువత ప్రతిభే మనకు పెద్ద ఆస్తి అని, అందుకే ప్రపంచ స్థాయి దిగ్గజ కంపెనీలు మన దగ్గర పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఏటా 2.5 లక్షల మంది గ్రాడ్యుయేట్ పట్టా తీసుకుంటున్నారని, కానీ... వారిలో చాలా మందికి పరిశ్రమలకు అవసరమైన కనీస నైపుణ్యాలు ఉండటం లేదన్నారు. ఈ అంతరాన్ని తగ్గించేందుకు ప్రైవేట్ విద్యా సంస్థలు కృషి చేయాలని సూచించారు. నాణ్యమైన విద్యను అందించి విద్యార్థులను అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులుగా తీర్చి దిద్దాలని, అందుకోసం “యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ”తో భాగస్వామ్యం కావాలని వారిని కోరారు. ఉన్నత విద్యపై తల్లిదండ్రులు, విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న టీవీ 9 యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఇలాంటి సదస్సులను గ్రామీణ ప్రాంతాల్లోనూ నిర్వహించేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలాకృష్ణా రెడ్డి, పలు ప్రైవేట్ విద్యా సంస్థలు, టీవీ 9, క్యాబ్ కన్సల్టెంట్స్

## 10వ,ఇంటర్మీడియట్ విద్యార్థులకు

# నగదు ప్రోత్సాహక బహుమతి



**కల్వకుర్తి,మే23,తరంగాలు ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం 10 తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు వాసవి సేవా ట్రస్ట్ కల్వకుర్తి ఆధ్వర్యంలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులకు 5 వేలు,ద్వితీయ ర్యాంకు సాధించిన విద్యార్థులకు 3 వేలు నగదు ను వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్ ట్రస్ట్ అధ్యక్షుడు దాచేపల్లి మనోహర్, ప్రధాన కార్యదర్శి దొంతు శ్రీనివాసులు ప్రతిభ కనబరిచిన ఇంటర్మీడియట్ లో ప్రథమ బహుమతి బిల్లకంటి వర్షిత్ కు 5 వేలు,ద్వితీయ బహుమతి గంధం భరద్వాజ్ 3 వేలు, పదవతరగతి లో ఆకుతోట ప్రశాంత్ 5 వేలు, ద్వితీయ బహుమతి చంధన 3 వేలు నగదు ను విద్యార్థులకు శాలువా కప్పి నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన దేవాలయం చైర్మన్ రమేష్ బాబు మాట్లాడుతూ వాసవి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక అందించడం అభినందనీయం, ఆదే విధంగా ప్రథమ ద్వితీయ తోపాటు తృతీయ ప్రోత్సాహకం అందించాలని, ఇంటర్మీడియట్, పదవతరగతి తోపాటు డిగ్రీ విద్యార్థులకు నగదు ప్రోత్సాహక అందించాలని, సేవా ట్రస్ట్ సేవాకార్యక్రమాలు నిర్వహించడానికి నిధులు పెంచుకునేందకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్,పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్,సేవా ట్రస్ట్ అధ్యక్షుడు దాచేపల్లి మనోహర్, ప్రధాన కార్యదర్శి దొంతు శ్రీనివాసులు, కోశాధికారి గుబ్బ ప్రభాకర్, మహాసభ మండలం సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండూరు కృష్ణయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి సంబు ముత్యాలు,సేవా ట్రస్ట్ సభ్యులు,ఆర్యవైశ్య మహాసభ సంఘం సభ్యులు ప్రతిభ కనబరిచి ప్రోత్సాహం అందుకున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన

## కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం





**హన్మకొండ ప్రతినిధి, మే 23,తరంగాలు:** నూతన వధూవరులను కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ఆశీర్వదించారు. శుక్రవారం మడికొండ సత్యసాయి కన్వెన్షన్ హాల్ లో జరిగిన ద్రోపతి ప్రభాకర్ రెడ్డి – శ్రీదేవి దంపతుల కుమార్తె మేఘనా రెడ్డి – సంజయ్ రెడ్డి వివాహానికి కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఈగ మల్లేశం తో పాటు డి. శ్రీనివాస్ రెడ్డి, కరిమిల్ల సంపత్ రావు, దేవేందర్ రావు, సంపత్ యాదవ్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

# డాక్టర్ వన్నాల వెంకట రమణ



**వరంగల్ ప్రతినిధి, మే 23,తరంగాలు :**నూతన వధూవరులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ ఆశీర్వదించారు. శుక్రవారం మామునుర్ సమీపంలోని మహా లక్ష్మి గార్డెన్స్ లో జరిగిన వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాది తిరుపతి రెడ్డి సోదరుడి కుమారుడి వివాహ వేడుకకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో వారితో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ , బన్న ప్రభాకర్ , శ్రీ బకం హరిశంకర్ , బైరి శ్యామ్, మార్టిన్ లుతార్ , కనుకుంట్ల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రామచంద్రనాయక్



**నరసింహులపేట, మే. 23, తరంగాలు:** రాష్ట్ర రోడ్ల మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జన్మదినాన్ని పురస్కరించుకుని, ప్రభుత్వ విప్ మరియు డోర్నకల్ శాసనసభ్యులు డా. జాటోత్ రామచంద్రనాయక్ గారు ఆయనను గౌరవపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కి పుష్పగుచ్ఛం అందించి, ఆయనకు దీర్ఘాయుష్షు, సుఖసంతోషాలతో కూడిన జీవితం కాంక్షించారు. ప్రజల అభ్యున్నతి కోసం ఆయన మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజలతో సన్నిహితంగా ఉండే పరిపాలనపై ఇద్దరు నేతల మధ్య సానుకూలంగా చర్చలు కూడా జరిగాయి. ఈ సందర్భంగా గౌరవ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**నర్సింహులపేట, మే 23, తరంగాలు:** పెద్ద నాగారం స్టేజి గ్రామపంచాయతీలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ కార్యక్రమం నర్సింహులపేట మండలం పెద్ద నాగారం స్టేజ్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు శుక్రవారం గ్రామంలోని గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్ అధ్యక్షతన డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ ఆదేశాలను సారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ సూచన మేరకు బాధితులు అసనాబాధ రమేష్ యశోద లకు చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రతి పేద కుటుంబానికి అండగా నిలిచి ఉంటుందని వారు తెలిపారు గ్రామాన్ని మరింత అభివృద్ధి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చేస్తామని వారు భరోసా కల్పించారు ఇప్పటికే అనేక రకాల సంవత్సర కాలంలోనే గ్రామాన్ని అభివృద్ధి చేశామని మరికొద్ది రోజుల్లోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని వారు భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ బబ్బ సోమిరెడ్డి మాజీ ఉపసర్పంచ్ కొమ్ము అనిల్ కాంగ్రెస్ నాయకులు బొబ్బ అశోక్ రెడ్డి మోహిన్ రెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**వర్ధన్నపేట ప్రతినిధి, మే 23, (తరంగాలు):**మండలంలోని బండౌతపురం గ్రామానికి చెందిన బొమ్మిడి సోమలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న గ్రామ యూత్ నాయకులు అందరూ ఆ కుటుంబాన్ని పరామర్శించి వారికి రూ. 6200 ఆరు వేల రెండు వందల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మారపల్లి వంశీ, మంద అమరేందర్, మారుపట్ల అనిల్, కుంట రాజు, రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు సమ్మి గౌడ్ వీరు నాయక్‌ల ఆశీర్వాదం



**మహబూబాబాద్, కేసముద్రం, మే.23,(తరంగాలు):** కేసముద్రం మండలం బిచ్చానాయక్ తండా కి చెందిన బానోత్ పద్మ-భాష ల కుమార్తె రీతిక వివాహం పెళ్లి కుమారుడు ఈశ్వర్ తో జరగగా ఈ వివాహ మహోత్సవ వేడుకకు గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్,లు హాజరై నూతన వధూవరులను వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారిపై మెండుగా ఉండాలని వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలోఎర్రం శెట్టి అశోక్, వెంకన్న,కొండేటి కళాధర్,వాంకుడోత్ రాజా నాయక్ తదితరులు పాల్గొన్నరు.

## గుగులోత్ బిక్కీ పార్థివదేహానికి నివాళులర్పించి ఎమ్మెల్యే మురళి నాయక్



**మహబూబాబాద్, మే.23, కేసముద్రం, ( తరంగాలు):**కేసముద్రం మండలం పీక్ల తండా గ్రామానికి చెందిన ఎమ్మెల్యే, పిఆర్ఓ గుగులోత్ నరేష్,తల్లి గు గులోత్ బిక్కీ,అనారోగ్యంతో మృతిచెందగా వారి పార్థివదేహానికి పూలమాలలు వేసినివాళులర్పించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్,ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న,తరాల సుధాకర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్వీరన్న,కార్యకర్తలు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు...

## ఎరువుల విక్రయాలు ఈపాస్ మెషిన్ల ద్వారానే చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి,23 మే, తరంగాలు:** ఎరువుల విక్రయాలను ఈపాస్ మెషిన్ల ద్వారానే చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.శుక్రవారం వరంగల్ శివనగర్ లోని సాయి కన్వెన్షన్ లో వరంగల్ జిల్లాలోని రిటైల్ ఎరువుల వ్యాపారులకు కొత్త ఎల్ 1 ఈపాస్ మెషిన్ల కంపెనీ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని డీలర్లకు ఈపాస్ మెషిన్ ను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డీలర్లు అందరూ తప్పనిసరిగా ఎరువుల విక్రయాలను ఈపాస్ మెషిన్ ద్వారా మాత్రమే చేపట్టాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఈపాస్ మిషన్ల స్థానంలో కొత్త ఎల్ 1 ఈపాస్ మెషిన్లను పంపిణీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఎరువుల శాఖ వారు మరియు రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు ఈరోజు 171 ఈపాస్ మెషిన్లను కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ వారు డీలర్లకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు ఎరువుల పంపిణీ పారదర్శకంగా సాగేందుకు, ప్రభుత్వ నిబంధనల మేరకు ఆధునిక సాంకేతికత వినియోగం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు.“ఈ-పాస్ మెషిన్లతో ఎరువుల పంపిణీ మరింత సమర్థవంతంగా సాగుతుందని. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో, సరైన రేట్లకు అందుబాటులోకి వస్తాయని అన్నారు. డీలర్లు నిబంధనల ప్రకారం మెషిన్లను ఉపయోగించి సరఫరా జరపాలని తెలిపారు. “ఈ-పాస్ మెషిన్లతో ఎరువుల పంపిణీ మరింత సమర్థవంతంగా సాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, వ్యవసాయ సహాయ సంచాలకులు కే దామోదర్ రెడ్డి , జి నర్సింగం, వ్యవసాయ అధికారి రవీందర్ , టెక్నికల్ ఏవో కృష్ణారెడ్డి , కోరమండల్ ఇంటర్నేషనల్ కంపెనీ జోనల్ మేనేజర్ సుజన్ కుమార్ , సుమన్ రెడ్డి , కోరమండల్ కంపెనీ సిబ్బంది మరియు వరంగల్ జిల్లాలోని ఎరువుల రిటైల్ డీలర్లు పాల్గొన్నారు.

# కల్తీ ఎరువులు అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు





**ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి**
**కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు**
**ధాన్యం కొనుగోళ్లు, రవాణా వేగవంతం చేయాలి**
**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**మహబూబాబాద్, మే. 23, (తరంగాలు):** జిల్లాలో కల్తీ ఎరువులు, అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,
ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని,కలెక్టరేట్,ఎస్పీ కార్యాలయాలలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు, చేయడం జరిగిందని,ధాన్యం కొనుగోళ్లు, రవాణాలో వేగవంతం చేయాలన్నారు జిల్లా కలెక్టర్,శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ మొదటి అంతస్తులోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లాలోని అందరూ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులతో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామ్నాథ్ కేకన్, తో కలిసి జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎరువులను అధిక ధరలకు అమ్మితే, కల్తీ ఎరువులను సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, హెచ్చరించారు,ఎరువుల షాపులలో లైసెన్స్, స్టాక్ రిజిస్టర్, బిల్ రిజిస్టర్, యూరియా, డిఏపి, తదితర పురుగుల మందులు ఫర్టిలైజర్స్ స్టాకులను సీడ్స్ డీలర్స్ పక్కాగా మెయింటైన్ చేయాలని, లేనిపక్షంలో సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు, మండల గ్రామస్థాయిలలో ప్రత్యేక స్పెషల్ టాస్క్ ఫోర్స్ కమిటీ లు నిరంతరం నిఘా, తనిఖీలు చేయడం జరుగుతుందని అన్నారు, ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రధాన కార్య స్థానం లోనే ఉండాలని, ఇలాంటి విపత్తుకర సంఘటనలు వచ్చిన ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని, ముందస్తు ప్రణాళిక ప్రకారం వాగులు, చెరువులు, వంకలు, తదితర ప్రదేశాలను సందర్శించాలని,గత వరదల నేపథ్యంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు, వాతావరణ పరిస్థితుల కారణంగా ఏదైనా సహాయక చర్యలు అవసరం అయితే,,
జిల్లా కలెక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ టెలిఫోన్ నెంబర్, 7995074803 లో సంప్రదించాలని ఆయన కోరారు, జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటికే క్షేత్రస్థాయిలో అన్ని విభాగాల అధికారులు తాసిల్దారులు పనిచేయడం జరుగుతుందని, రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని తరలించాలని, సూచించారు,వర్షాలు పడే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని, రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు, రెండు మూడు రోజుల్లో జిల్లాలోని లక్ష్యం పూర్తిచేయాలని ఆదేశించారు, గత రాబోయే రెండు మూడు రోజుల్లో వర్షాల సూచన ఉన్నందున స్థానిక మండల అధికారులు రైతులకు మీడియా మిత్రులకు సమాచారం అందిస్తూ అప్రమత్తంగా ఉండాలని కోరారు,సూపరిడెంట్ ఆఫ్ పోలీస్, సుధీర్ రామ్నాథ్ కేకన్, మాట్లాడుతూ జిల్లాలో కల్తీ ఎరువులు అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులతో సమన్వయంతో పని చేస్తామని అన్నారు, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు, జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఫోన్ నెంబర్ 8712656922 లో సంప్రదించాలని ఆయన సూచించారు, పోలీస్ యంత్రాంగం కల్తీ ఎరువులు, వాతావరణ పరిస్థితులు, ధాన్యం కొనుగోలు, అన్నిఅంశాలపై సంబంధిత అధికారులతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు, ఈ సమావేశంలో జెడ్పి సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ పిడి మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఏవో విజయనిర్మల, డిపిఓ హరిప్రసాద్, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిహెచ్ఓ మరియన్న, ఏడి ఎస్ఎల్ఆర్ నరసింహమూర్తి, గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, అన్ని మండల కార్యాలయాల నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ పాలనా అధికారుల రాత పరీక్షను

# కట్టుదిట్టంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**మహబూబాబాద్, మే. 23, (తరంగాలు):** శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఎస్పీ. సుధీర్ రాంనాథ్ కేకన్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మ చారీ లతో కలిసి సంబంధిత అధికారులతో పరీక్ష నిర్వహణపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలో ఈ నెల 25వ తేదీన ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నాం 1.30 గంటల వరకు పరీక్ష జరగనున్నట్లు తెలిపారు.జీపీఓల నియామకంలో భాగంగా పూర్వ వీఆర్వో, వీఆర్ఏలకు ఆప్షన్ల కింద అవకాశం కల్పించి జిల్లా లో( 152) మంది ఈ పరీక్షకు హాజరుకానున్నారని వెల్లడించారు.పరీక్షా కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తాగునీరు, మూత్రశాలలు, తదితర మౌలిక వసతులను కల్పించాలని, వైద్య సిబ్బంది సరిపడా ఔషధాలతో కేంద్రం వద్ద అందుబాటులో ఉండాలని, ఎక్కడా కూడా మాస్ కాపీయింగ్ కు ఆస్కారం ఇవ్వకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పక్కాగా, ప్రశాంత వాతావరణంలో పరీక్షను జరిపించాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎవరికీ కూడా మొబైల్ ఫోన్ లకు అనుమతి లేదన్నారు. అలాగే ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేశాకే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలన్నారు. అదే విధంగా పరీక్ష ప్రశ్న పత్రాలను అత్యంత జాగ్రత్తగా పటిష్ట భద్రత నడుమ పరీక్ష కేంద్రానికి చేరవేయాలని, జవాబు పత్రాలను కూడా నిర్దేశిత ప్రాంతాలకు పంపించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎ. రవీందర్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి రవి రాథోడ్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మదార్, మహబూబాబాద్ టౌన్ సి.ఐ పి.సర్వయ్య, కలెక్టరేట్ ఏ.వో పవన్ కుమార్, సి.సెక్షన్ సూపరిండెంట్ వినోద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ శుభకార్యాలకు హాజరైన

# చిలువేరు సమ్మిగౌడ్

**మహబూబాబాద్, కేసముద్రం, మే.23, ( తరంగాలు):**కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన మాందాటి కళావతి-వెంకట్రెడ్డిల కుమార్తె మనీషా రెడ్డి వివాహం పెళ్లి కుమారుడు రాఘవేంద్ర రెడ్డి వివాహానికి హాజరై, అదేవిధంగా కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన శారద-నాగేశ్వరరావు ల కుమారుడు సాయి కిరణ్ వివాహం పెళ్లి కుమార్తె మౌనికతో కేసముద్రం మున్సిపాలిటీ హరిహర గార్డెన్ లో జరగగా ఈ వివాహ మహోత్సవ వేడుకలకు గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నూతన వధూవరులను వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారిపై మెండుగా ఉండాలని వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు..ఈ కార్యక్రమంలోఎర్రం శెట్టి అశోక్,కొండేటి కళాధర్,వివో ఏలు తీగల సునీత,మేడి లక్ష్మి,లావణ్య,







మాందాటి యాకూబ్ రెడ్డి,మనోజ్ కుమార్, సాయి, తదితరులు పాల్గొన్నారు.